చక్కటి తారురోడ్డుమీద నా ఎంబాసిడర్ కారు నున్నగా జారిపోతోంది. మస్తిష్కంలో అనేక రకాల ఆలోచనలు సాగిపోతున్నాయి. చలికాలం అప్పుడప్పుడే ప్రవేశిస్తూండటంవల్ల చలిగాలి ఎముకలని కొరికేంత సాహసం చేయటంలేదు కానీ ఒకసారి వాటిని తాకి వెళ్ళిపోతోంది. నాకు కారు గ్లాసెస్ వెయ్యటం ఇష్టం ఉండదు. అందుకని అలానే పోనిస్తున్నాను కారుని. రోడ్డు కిరువైపులా మైదానాలు తప్ప మరేమీ లేవు వాటిలో రాత్రి సమయం కావడంవల్ల చిక్కని చీకటి రాజ్యమేలుతోంది సిగరెట్ వెలిగించుకుని గుండెనిండా పొగ పీల్చి రిలీఫ్‌గా బయటికి విడిచాను. రోడ్డు కొంచెం ఊరుకి దూరంగా వచ్చేసిన కారణంగా రోడ్డుమీద జనసంచారం బొత్తిగాలేదు. టైము తొమ్మిది కావస్తోంది. ఇంతలో హఠాత్తుగా నా ఆలోచనలకి బ్రేకులు పడ్డాయి. ప్రక్కనున్న మైదానంలోంచి ఒక స్త్రీ ఏడుపు హృదయ విదారకమైన ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి. ఎవరో ఏవిటో అనుకుంటూ కారు రోడ్డుకి అడ్డం తిప్పి హెడ్ లైట్లు తిన్నగా మైదానంలోకి ఫోకస్ చేసాను. ఒక బలిష్టమైన పురుషుడు ఒక స్త్రీమీద పడి ఆమెను బలాత్కరించబోతున్నవాడల్లా కారు లైట్లు తనమీద పడగానే చటుక్కున లేచిపోయాడు. నాకు అంతా అర్థమైపోయింది. ఒక అబలని అన్యాయంగా అనుభవించాలని ఆ నీచుడు చూస్తున్నాడు. వీడు బహుశా ఇక్కడ రోడ్డు కాసి ఇలా ఎంతమందిని పాడుచేసాడో. ఈ ఆగడాన్ని ఇంతటితో ఆపాలి. వీడ్ని చితకతన్ని ఆ స్త్రీని రక్షించాలి అనుకుంటూ వాడివైపు అడుగులు వేసాను. కానీ నాకు కాస్త భయంగానే ఉంది. వాడు చూస్తే మోటు మనిషి. నేనా ఇంట్లో నాలుగ్గోడల మధ్య అపురూపంగా పెరిగినవాడ్ని నేను వాడ్ని కొట్టగలనా. అన్యాయంగా వాడి చేతిలో పచ్చడి అయిపోతానేమో హుం అయితే అవ్వనీ భగవంతుడనే వాడుంటే నేనే నెగ్గుతాను. ఇప్పుడు ఈమెని వాడికి వదిలేసి ఇంటికి నా దారిన నేను చక్కాపోతే ఆ తరవాత ఇదే దృశ్యం కంటికి కనపడుతూ నాకు నిద్రపట్టదు. మనశ్శాంతి ఉండదు. ఏమయితే అదేకానీ అనుకుంటూ వాడివైపు పరుగెత్తాను నేను వాడివైపు రావడం చూస్తూనే వాడు గబుక్కుని ఆ అమ్మాయిని తీసుకు భుజంమీద వేసుకుని మైదానానికి అడ్డం పరిగెత్తసాగాడు. "వీడి దౌర్జన్యం కూలా", అనుకుంటూ గబగబా అడ్డంగా పరిగెత్తి వాడి చెయ్యి దొరకపుచ్చుకుని గట్టిగా మెలిపెట్టి శక్తికొద్దీ వాడి వీపుమీద నాలుగు గుద్దులు వేసాను. వాడు అంత బలవంతుడూ కూడా మరి ఏమనుకున్నాడో ఆమెని క్రిందపడేసి కాలికి బుద్ధి చెప్పాడు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. అంత బలవంతుడు అసలు నన్ను ప్రతిఘటించే ప్రయత్నం చేయకుండా ఎందుకు పారిపోయాడు అని. అసలు వాడు ఎదురుతిరిగితే నా పని సఫా. హుం బహుశా పిరికివెధవ అయివుంటాడు. అంతేకావాలి లేకపోతే వాడి బలం వాడికి తెలీదేమో ఆంజనేయుడిలా ఛీ... ఛీ వాడ్ని ఆయనతో పోల్చడం ఏవిటి పొరబాటు అనుకుంటూ వెనక్కి తిరిగాను. ఆమె మవునంగా తల వొంచుకుని ఉన్నదల్లా నా వైపు కృతజ్ఞత నిండిన కళ్ళతో చూసింది నెమ్మదిగా తలెత్తి.

"మీ పేరు" నెమ్మదిగా అడిగాను.

"నీరజ" వీణలా పలికింది ఆమె మధుర కంఠం.

చాలా అందంగా ఉంది. ఆమెకు అంతకన్నా అందమైన పేరు పెట్టచ్చుకూడా.

"మీరు ఈ వేళప్పుడు ఇలా ఒక్కరూ ఎందుకొస్తున్నారు" కొంచెం మందలింపుధోరణిలో అడిగాను.

"ఆఫీసు నుంచి వస్తున్నాను. పాత బజారు దగ్గర మా ఇల్లు. సిటీబస్సు దొరకలేదు. తరతరాలుగా స్త్రీకి జరుగుతున్న అన్యాయమే ఇది. ఇవ్వాళ మీ దయవల్ల నా మానం కాపాడుకో

గలిగాను. మీ మేలు జన్మలో మరిచిపోను మీ పేరు — ?"

"శశికాంత్. అంతంత మాటలనకండి నా ధర్మం నేను నెరవేర్చాను సాటి మానవునిగా అది నా కర్తవ్యంకూడా" అంటూ ఆమె వైపు పరీక్షగా చూసాను. ఇంతకుముందు వాడు చేసిన అఘాయిత్యానికి గుర్తుగా చీర నలిగిపోయి, మట్టి అంటుకుంది. తల్లో పూలు నలిగిపోయాయి, జాకెట్టు అక్కడక్కడ పిట్లిపోయింది. జాలిగా ఆమె వైపు చూస్తూ అన్నాను.

"మీ ఇల్లెక్కడో చెబితే డ్రాప్ చేస్తాను. ఓ...సారీ! అన్నట్లు పాత బజారు దగ్గర అన్నారు కదూ, రండి. కారు ఎక్కండి" అంటూ వెళ్ళి కారు డోరు తీసి పట్టుకున్నాను. ఆమె మాట్లాడకుండా కారు ఎక్కి కూర్చొంది. అటు ప్రక్క డోరు తీసుకుని డ్రైవింగు సీట్లో కూర్చుని సిగరెట్టు వెలిగించుకుని కారు స్టార్టు చేసాను. పాత బజారు దగ్గరపడుతోంది. ఆమెతో ఇంక మాట్లాడాలనిపించి అడిగాను "మీరు ఏం చేస్తూంటారు — ?"

"నేను చెప్పకుండానే మీకు తెలుస్తుంది లెండి" అందామె.

"అంటే", ఆశ్చర్యంగా చూస్తూ అడిగాను.

"మిష్టర్ శశికాంత్, నీ నాచీ, ఉంగరాలూ, ఆ మెడలో ఉన్న పులిగోరు పతకం తీసి నా చేతి కివ్వండి", కర్కశంగా ఆమె కంఠం ధ్వనించింది— ఆమె కంఠంలో ఇంతక్రితం మార్దవం లేదు.

"ఏమిటి... ఏంటి మీరనేది — ?" నాకు మాటలు తడబడుతున్నాయి.

"ఏం, అర్థం కావడంలేదా, మర్యాదగా మీ దగ్గరున్న వస్తువులు నాకు స్వాధీనం చెయ్యమంటున్నాను."

"చెయ్యకపోతే", కోపంగా ఆమెవంక చూస్తూ అన్నాను.

"చెయ్యకపోతేనా, అరుస్తాను గట్టిగా. ఏడుస్తాను నువ్వు నన్ను బలాత్కరించటానికి ప్రయత్నించి నేను లొంగకపోయేసరికి కారోళ్ళు ఎక్కించుకుని ఎక్కడికో తీసుకుపోతున్నా వంటాను."

"అదిరిపడ్డాను ఆమె మాటలకి. ఇదన్నమాట ఆమె చేస్తున్న ఉద్యోగం. మైగాడ్ ఇంత మోసమా... అంటే ఆమె ఒక ముఠాలో మనిషి అన్నమాట. ఇందాక ఆమెను బలాత్కరించబోయిన వాడూ ఆ ముఠాలోవాడే నన్నమాట. వాళ్ళు దొరినపోయే అమాయకుల్ని మోసంచేసి ఈ విధంగా డబ్బు గడిస్తున్నారు. ఇప్పుడు ఆమె చెప్పినట్లు అరిచి, గోల చేసిందంటే, మైగాడ్... నా పరువు ప్రతిష్ఠ గంగపాలు. ఆమె బట్టలు చిరిగి నలిగిపోయి ఉన్నాయి. జుట్టు చెదిరిపోయింది ఆమెను చూడగానే ఎవ్వడయినా ఆమె ప్రక్కన ఉన్న నేనే ఆమెను బలాత్కరించబోయాను అనుకోవచ్చు. ఇందాక ఆ ముఠావాడితో పోరాడినందుకు నా బట్టలూ నలిగిపోయి క్రావు చెదిరి ఉంది. ఆమె ఆడది అందునా అందంగా కూడా ఉంది లోకులు ఆమె మాటలు ఈజీగా నమ్మేస్తారు. ఇటువంటి విషయాల్లో ఆడదాని మాటే నమ్ముతారు. అందులో ఆమె చూడ్డానికి చదువుకున్నదానిలాగ కూడా కనిపిస్తోంది. ఆమె ముఖం చూస్తే మోసం చేసేదాన్లా కనిపించడంలేదు. కానీ వచ్చి మోసకారి. గాంగ్‌లీడర్! మైగాడ్! ఇప్పుడేం చెయ్యాలి. ఆమె అన్నంతపనీ చేయడానికి సిద్ధంగా ఉంది. ఆపదలో ఉన్న ఒక అబలగదా అని జాలిపడితే ఇదన్నమాట ప్రతిఫలం ఉపకారికి అపకారం!

"ఏమిటి మిష్టర్ ఆలోచన. మీరు తప్పించుకోలేరు. మీ మాటలు ఎవ్వరూ నమ్మరు. మర్యాదగా నేను చెప్పినట్లు చేసి మీ మర్యాద కాపాడుకోండి. డబ్బు మళ్ళీ వస్తుంది కానీ పోయిన పరువుప్రతిష్ఠలు రావుకదా. ఇదిగో బజారు వచ్చేసింది. తక్షణం కారు ఆపండి. కారు ఇంకొక్క

ఇంటింటి రామాయణంలో ఒక ఇంటి రామాయణం

రిజీవాలా లింగడు (నూతన్ ప్రసాద్) ముక్కుదాకా తప్పతాగి తూలుతూ ఇంటికొచ్చాడు. అతగాడి భార్య — కూరలమ్ముకునే రత్తి (రమాప్రభ) "యియ్యాళగూడా తాగొచ్చావా ?" అంది.

"అబ్బే, లేదే! అట్టాంటి అబాండాలెయబాక నామీద — బుద్ధిమంతుడ్ని," అన్నాడు లింగడు.

"బండి తొక్కిన డబ్బులన్నీ రోజూ ఇట్టా తాగేస్తే, ఇల్లెట్లా గడుస్తుందనలు ?"

"నా సంపాదన. తాగుతాను. తగలేస్తాను. నా ఇష్టం. ఇల్లు గడవడానికి నీకు కూరలబండి కొని పెట్టాను గదా — కూరలమ్మిన డబ్బులు ఏ రంకుమొగుడికి యిత్తున్నావే ?"

"నన్నింత మాటంటావా? నీ బండి సెక్రం యిరిగిపోనూ. నీ హ్యాండిల్‌బారు వొంగిపోనూ."

"నీ కూరలబుట్ట ముక్కలవ్వ. నీ కూరలన్నీ పుచ్చిపోనూ. యేందే నన్నే తిడతావ్ ?"

రోజూ కుడితి తాగినట్టు సారా తాగితే, గుండె సిల్లడిపోతాది. ఆడదాన్నిట్టా ఉసురుపెడితే, ఏ లారీనో గుద్దుకుని ఎగిరిపోతావ్, జాగ్రత్త !"

"యేందే కూత్తున్నావ్?" అంటూ రత్తిని కొట్టడానికి లింగడు చెయ్యెత్తాడేగాని, అంతలో కారు దగుతూన్న డాక్టర్ జయకృష్ణ (రంగనాథ్), విజయ (ప్రభ)ను చూసి ఆగిపోయాడు.

జయసుధ, చంద్రమోహన్‌లతో పర్వతనేని సాంబశివరావు దర్శకత్వంలో ఎన్. కృష్ణంరాజు నిర్మిస్తున్న వర్ణ చిత్రం "ఇంటింటి రామాయణం" నవత ఆర్ట్స్ వారి 4 వ కానుక.

గంధర్వకన్య

"జగన్మోహిని—కన్నా చాలా తమాషా కథ," అన్నారు విఠల్ ప్రొడక్షన్స్ పతాకంలో "గంధర్వకన్య" వర్ణ చిత్రాన్ని త్వరలో ప్రారంభించే దర్శక నిర్మాత బి. విఠలాచార్య. మూడు పాటలు రికార్డ్ చేశారు. ప్రభ, జయమాలిని, నరసింహరాజు, త్యాగరాజు, సారథి ఇంతవరకు ఎన్నికైన తారాగణం. జి. కె. మూర్తి, ఆంజనేయులు స్క్రిప్ట్ రాశారు. విజయా కృష్ణమూర్తి సంగీత దర్శకుడు. హెచ్. ఎస్. వేణు ఛాయాగ్రాహకుడు. గోఖలే శిల్ప దర్శకుడు.

జి. వి. జి. పే జీ

[29వ పేజీ తరువాయి]

శ్రీ విజయ రాజేశ్వరి ప్రొడక్షన్స్

తడ సమీపాన గల కీకారణ్యంలో గగుర్పాటు కలిగించే ఓ వర్ణ చిత్రాన్ని శేఖర్ కథ, దర్శకత్వంలో బాలాంకిరెడ్డి తెలుగు, కన్నడ భాషల్లో నిర్మిస్తున్నారు. "మురిపించే తెలుగింటి చిలుకా — ముద్దుగా పాడవే" (బాలు — జానకి) అనే వేటూరి గీతాన్ని నాయికా నాయకులు హలం, ఈశ్వరరావులపై ఇటీవల చిత్రీకరించారు. ఇంకా — హరనాథ్, కె. వి. చలం, మనోహర్, రామచంద్ర, కృష్ణమోహన్, ఫణీంద్ర, రవి, సుజాత, ఎం. విజయలక్ష్మి పాల్గొంటున్న ఈ చిత్రానికి మాటలు, సంగీతం, ఛాయ, శిల్పం, కూర్పు, ప్రొడక్షన్ శాఖలను భరత్, సత్యం, పి. సాయి ప్రసాద్, రంగారావు, ఎ. మోహన్, గాడి సత్యం నిర్వహిస్తున్నారు.

సంచలన చిత్రం

"తొలుత సెన్సార్ సర్టిఫికేట్ నిరాకరింపబడి, ఆ తర్వాత కొద్ది సవరణలతో ఆమోదింపబడి, చివరికి 'ఎ' సర్టిఫికేట్ పొందిన మా 'ఆడదంటే అలుసా ?' వర్ణ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేయాలనుకుంటున్నాం" అని తెలియ

'ఊర్వశీ నీవే నా ప్రేయసి'లో లత

జేశారు ప్రముఖ పంపిణీదారులు బాబూరావు. ఎం. మల్లికార్జునరావు దర్శకత్వంలో ఆయన నిర్మించిన ఈ చిత్రంలో మురళీ మోహన్, నరసింహరాజు, గిరిబాబు, ఈశ్వరరావు, హరిబాబు, గోకిన రామారావు, ప్రభ, జయలక్ష్మి, జయశ్రీ టి., జయమాలిని, హలంతోపాటు సత్యనారాయణ, త్యాగరాజు, మాడా, కె. వి. చలం, కొమ్మినేని శేషగిరిరావు, వంకాయల, జగదీశ్, కాంచన, జి. నిర్మల, పి. ఆర్. వరలక్ష్మి పాల్గొన్నారు. త్రిపురనేని మహారథి రచయిత. సి. నా. రె., వేటూరి గీతాలకు జె. వి. రాఘవులు స్వరకల్పన చేశారు. లక్ష్మణ్‌గోరే ఛాయాగ్రాహకుడు. శిల్పం, కూర్పు శాఖలను కొండవనేని రామలింగేశ్వరరావు, కోటగిరి గోపాలరావు నిర్వహించారు

వాశిరాజు చిత్రంలో చంద్రమోహన్ హీరో

"మా చిత్రానికి కొమ్మినేని శేషగిరిరావు డైరెక్టరు. చంద్రమోహన్ హీరో. మిగతా కళాకారులను ఎన్నుకున్న వెంటనే మార్చి, ఏప్రిల్ నెలల్లో, ఒకే షెడ్యూల్‌లో మన రాష్ట్రంలో షూటింగ్ జరిపి, పూర్తిచేస్తాం" అన్నారు అప్సర ఆర్ట్స్ పతాకంలో "బొమ్మల కొలువు" వర్ణ చిత్రాన్ని నిర్మించే వాశిరాజు ప్రకాశం.

"ఐ లవ్ యు"

"మా పిక్చర్‌కు 'ఐ లవ్ యు' అని పేరు పెట్టాం. జనవరి 1న బెంగళూరులో షూటింగ్ ప్రారంభమౌతుంది. మహారాజా పేలస్‌లో, బిర్లా సన్‌ఫ్లవర్ గార్డెన్స్‌లో, హోటల్ అశోక్‌లో చాలా భాగం చిత్రీకరింపబడుతుంది" అని తెలియజేశారు శ్రీ గౌరీ కంబైన్స్ పతాకంలో తెలుగు, కన్నడ భాషల్లో ఈస్ట్‌మన్ కలర్ చిత్రాన్ని సమర్పించే సరిదె భావనారాయణ. ఆయన పుత్రుడు ఎన్. వి. నరసింహారావు నిర్మాత. సి. ఎస్. రావ్ దర్శకత్వంలో శరత్‌బాబు, గీతాప్రసాద్, సత్యేంద్రకుమార్, సాక్షి రంగారావు, కాకరాల, పి. ఎల్. నారాయణ, పురుషోత్తం, ఫణికుమార్, సువర్ణ, పల్లవి, సరోజ, జయవాణి, సత్యకళ వగైరా తారాగణం. గొల్లపూడి సంభాషణలకర్త. సంగీతం, ఛాయ, కూర్పు, ప్రొడక్షన్ శాఖలను సత్యం, రామారావు, రాజగోపాల్, సుందరం నిర్వహిస్తారు. గురుదేవ్ సహ దర్శకుడు.

మంచి అన్నది పెంచుమన్నా

అడుగు ముందుకు వెళ్ళిందా నేను అన్నంత పనీ చేస్తాను. ఊఁ స్టాపిట్ !"

హఠాత్తుగా కారుకి బ్రేకులు పడిపోయాయి. ఆమె ఉచిత సలహాలకి నాకు తిక్కరేగిపోతోంది. కానీ ఏం చేస్తాను ఆపదలో చిక్కిన అమాయకుడ్ని పోలీసులుకి ఫోన్ చేసే అవకాశం కూడా లేదు. ఈ అబలలు ఇంత 'సబల' అయిపోతారనుకోలేదు. కోపం, ఉక్రోషం, కసి, దుఃఖం ముప్పిరిగొని వమ్మాండగా వాచీ ఉంగరం, చైనూ, ఒక్కొక్కటీ తీసి ఆమె చేతిలో పెట్టేసాను. "ఇది నా మంచితనానికి నీవు ఇచ్చిన కృతజ్ఞత అన్నమాట కానీ ఒక్క మాట గుర్తుంచుకో! నేను మళ్ళీ నువ్వెక్కడ ఉన్నా నిన్ను పట్టుకోగలను" అన్నాను.

ఆమె ఫకాలున నవ్వింది "మిష్టర్! మీకు ఆట్టే తెలివితేటలు లేనట్లున్నాయి. అందుకే మా ఉచ్చులో పడ్డారు. ఇలాటి పన్నుకి ఒక ఊళ్ళో ఒక ఆడదాన్ని ఒక్కసారే ఉపయోగిస్తారు. ఇంకో ఊళ్ళోనైనా మీరు నన్ను ఏమాత్రం గుర్తుపట్టలేరు, అనేక ఊళ్ళలో ఇలాటి మోసాలు ఒక్కసారే జరుగుతాయి మా ముఠా ఆధ్వర్యంలో. మీరు ఈ విషయం పోలీసుల దృష్టికి తెచ్చేసరికి మా పద్ధతి మారిపోతుంది. ఇంకో రకంగా మొదలుపెడతాం. మమ్మల్ని పోలీసులు పట్టుకోరు, పట్టుకోలేరులెండి. డియర్ శశికాంత్! అయినా మీ ప్రయత్నంలో మీరు ఉండండి. విష్ యు బెస్ట్ ఆఫ్ లక్, గుడ్ నైట్" అంటూ ఆమె చటుక్కున దిగిపోయి చీకటి సందుల్లో కలిసిపోయింది.

నేను చేష్టలుడిగినవాడిలా స్టీరింగ్ పట్టుకుని అలాగే కూర్చుండిపోయాను. నా కార్లోంచి ఎవరో అందమైన యువతి దిగి చీకటి సందుల్లోకి పోవడం ఆశ్చర్యంగా గమనిస్తూన్నారు అక్కడి కిళ్ళీ కొట్లవాళ్ళు. "మంచిని పెంచిన మానవుని ఏ వంచన ఏమీ చేయదని" కిళ్ళీ కొట్టు రేడియో లోంచి ఘంటసాల పాట మృదుమధురంగా వినిపిస్తూండగా ఉసూరుమంటూ కారు స్టార్ట్ చేసాను బోసిపోయిన చేతివ్రేళ్ళుచూసుకొంటూ.